మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన గోళి శ్రీనివాస్‌రెడ్డి

మాజీమ ంత్రిహ రీశ్‌రావుతో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ గోళిశ్రీని వాస్‌రెడ్డి

వెల్దండ , డిసెంబర్ 26: మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన హరీశ్‌రావుతో పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులుచొ క్కన్నపల్లిశ్రీని వాస్‌రెడ్డి, సుభాష్, సతీశ్, శివ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

బాధితకు టుంబాన్ని ఓదారుస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, డిసెంబర్ 26 : పట్టణంలో ఇందిరానగర్ కాలనీకి చెందిన జబ్బార్ కుటుంబాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. అనారోగ్యంతో జబ్బార్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. జబ్బార్ భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ సైదులుగౌడ్, ఆంజనేయులు, అలీ, శేఖర్, సైదులు యాదవ్, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా బాక్సింగ్ డే

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 : జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చి ఆవరణలో మంగళవారం క్రైస్తవులు బాక్సింగ్ డేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు క్రికెట్ పోటీలు, చిన్నారులకు, మహిళలకు ఆటపాటల పోటీలు నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఆస్ట్రేలియా నుంచి వచ్చిన సనీత్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన క్రైస్తవులందరికీ బాక్సింగ్‌డే సందర్భంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారు. సాయంకాలం ఆటపాటల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్, పురుషోత్తం, చర్చీ చైర్మన్ జోసఫ్, వైస్ చైర్మన్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్నశ్రీని వాసులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 : జిల్లాలోని నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కానుగుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సంఘం ఎన్నికలను పట్టణంలో సంఘం కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా అచ్చంపేటకు చెందిన శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.సురేశ్, క్యాషియర్‌గా కె.శ్యామ్, గౌరవ అధ్యక్షుడిగా వనపట్ల సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా నాలుగు తాలూకాలకు చెందిన సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్.బాలస్వామి, ఎస్.నరసింహ, ఎస్.పురుషోత్తం, ఏం.శివుడు పాల్గొన్నారు.

కమ్ముకున్న పొగమంచు

మండలంలో మంగళవారం ఉదయం మంచుదుప్పటి కప్పుకోవడంతో ఉదయం ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా వాహనదారులు లైట్ల వెళ్తురుతో నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాదాపు 9 గంటటలైన పొగమంచు వీడలేదు. ఈ దృశ్యాన్ని పలువురు ఫోన్లలో ఫొటోలు తీశారు.

– తిమ్మాజిపేట, డిసెంబర్ 26

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం

లక్ష్మీవేం కటేశ్వరస్వామి కల్యాణంజ రిపిస్తున్న వేద పండితులు

పాల్గొన్న భక్త జనసందోహం

కొల్లాపూర్, డిసెంబర్ 26: మండలంలోని రామాపురం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో కొండ పై కొలువు దీరిన అలివేలుమంగ సహిత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం ప్రాతకాల పూజ, అభిషేకం,దీక్షా హోమం నిర్వహించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య పండితులు జోషి బుచ్చయ్యశాస్త్రి, ఆలయ ప్రధాన పూజారులు తాండ్ర శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. భక్తుల సౌకర్యార్థం కొల్లాపూర్ ఆర్టీసీ అధికారులు రామాపురం బస్టాండ్ నుంచి కొండపై ఆలయం వరకు ప్రత్యేక బస్సులు నడిపించారు. గ్రామానికి చెందిన సూరగౌని మంజుల, నాగేంద్రగౌడ్ ధ్వజస్తంభం ఏర్పాటు చేయించగా, ఆలయ ధర్మకర్త కొల్లాపూర్ వాస్తవ్యులు జూపల్లి రమా, రవీందర్ పర్య వేక్షణలో కల్యాణోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వివిధ పార్టీల నాయకులు, డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

కొల్లాపూర్, డిసెంబర్ 26 : రామమందిరంలో ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారు జాము నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రాఘవేంద్రశర్మ నేతృత్వంలో మహిళలు కుంకుమార్చన చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

'ప్రజాపాలన'ను పకడ్బందీగా నిర్వహించాలి

- అన్ని ఏర్పాట్లతో అధికారులు క్షేత్రస్థాయిలో సంసిద్ధంగా ఉండాలి
- ప్రతిగ్రామ, వార్డుల్లో గ్రామసభలు సజావుగా నిర్వహించాలి
- అర్హులైన ప్రతిఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించండి
- రేషన్‌కార్డు, పథకాల్లో అర్హులనుంచి ఒకే దరఖాస్తు స్వీకరించాలి
- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అర్హులైన ప్రతిఒక్కరి నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని, జిల్లా వ్యాప్తంగా అధికారులు గ్రామ సభల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, నా గర్కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఎల్పీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, రెవెన్యూ పంచాయతీరాజ్‌శాఖల అధికారులు, 461 పంచాయతీ కార్యదర్శులు, 4 మున్సిపాలిటీల ఉద్యోగులతో ఆయన ప్రజాపాలన నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలో ప్రత్యేకాధికారుల బృందాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రత్యేకాధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామసభలో ఏర్పాటు చేసిన ప్రతికౌంటర్‌కు ప్రజాపాలన బోర్డు ఉండాలన్నారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామసభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు, బృందాలు ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. దరఖాస్తుదారుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వీకరించాలన్నారు. సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

జిల్లాలోని 461 గ్రామపంచాయతీలు, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలోని 86 వార్డుల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరుగ్యారెంటీ)ల కోసం ఉదయం 8 నుంచి 12 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వారికి కావాల్సిన కుర్చీలు, టెంట్లు, తాగునీరు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ కుమార్‌దీపక్

ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో ఎలాంటి సమస్య లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డీఆర్డీవో నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు మండలాల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయ పూజలు

పూజలో పాల్గొన్న భక్తులు

తాడూరు, డిసెంబర్ 26 : జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం దత్తాత్రేయస్వామికి అభిషేకం, దత్తాత్రేయ హోమాన్ని మార్గశిర పౌర్ణమి సందర్భంగా సామూహిక వీర వెంకట సత్య నారాయణ స్వామి వ్రతాలను ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. దత్తాత్రేయ హోమాన్ని వేద పండితులు శ్రీనివాసాచార్యులు అర్చకత్వంతో ప్రత్యేకంగా నిర్వహించారు. భక్తులకు జన్మరిత్యా గురుదోష పరిహారం చెంది విశేషంగా గురుబలం పొందుటకు ప్రత్యేకంగా హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పూజలో పాల్గొన్న 800మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసాచార్యులు, రవీందర్, మల్లేశ్, శివ, నందకిషోర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాగు విస్తీర్ణాన్ని గుర్తించి 'రైతుబంధు' ఇవ్వాలి

వెల్దండ, డిసెంబర్ 26: పంట సాగుచేసిన భూమి విస్తీర్ణాన్ని గుర్తించి ప్రభుత్వం రైతుబంధు సాయం అందించాలని కొట్ర ఎంపీటీసీ కడారి కృష్ణయ్య అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5ఎకరాల లోపు రైతులకే రైతు బంధు ఇస్తానన్న ప్రభుత్వం, 10ఎకరాలు సాగుచేసిన రైతుల కు ఏమిస్తారని ప్రశ్నించారు. 5 ఎకరాల ని బంధన కాకుండ అధికారులచే పంటల సాగు విస్తీర్ణం గుర్తించి రైతు బంధు ఇవ్వాలన్నారు. యాసంగి పంటలకు కేసీఆర్ ప్రభుత్వం ఇ స్తానన్న రైతుబంధు సాయం ఇప్పటికీ ఇవ్వకపోడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అ మలు చేస్తామన్న రూ.2 లక్షల రుణ మాఫీ వెంటనే చెల్లించాలన్నారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెడి తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీనునాయక్, కుప్పగండ్ల రైతు బంధు అధ్యక్షుడు నాగయ్యగౌడ్ పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేట, డిసెంబర్ 26 : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చందు అన్నారు. మంగళవారం అచ్చంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ వసతిగృహాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వసతిగృహాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి వెంటనే విడుదల చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే రానున్నరోజుల్లో ఉద్యమాలు చేస్తామన్నారు. సమావేశంలో శాంతన్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 26: పెండింగ్ చాలాన్ల రాయితీని సిద్దాపూర్ పోలీస స్టేషన్ పరిధిలోని వాహనదారులు సద్వి నియోగం చేసుకోవాలని ఎస్సై శేఖర్ గౌడ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుంచి చాలాన్ల రాయితీ వర్తింపు జీవోను విడుదల చేసిందన్నారు. ద్వి, త్రిచక్ర వాహనాలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, నాలుగు చక్రలా వాహనాలు , ట్రక్కులకు 60శాతం రాయితీ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని మండల వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావది నోత్సవం

కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న ఫయాజ్

కొల్లాపూర్, డిసెంబర్ 26 : సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల బాద్యుడు జెండా ఎగుర వేసి కేక్‌కట్ చేశారు. అనంతరం రాష్ట్ర సమితి నాయకుడు ఫయాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, శివుడు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 26: మండల పరిధిలోని కల్వకోల్, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పార్టీ జెండా ఎగురవేశారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 26: మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కృష్ణాజీ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమౌళి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

కల్వకుర్తిలో

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 26 : పాలమూరు చౌరస్తాలో సీపీఐ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరుశురాములు పాల్గొన్నారు.

శ్రీశైలంలో పౌర్ణమి పూజలు

- శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన
- శివనామ సంకీర్తనతో గిరి ప్రదక్షిణ
- భ్రమరాంబదేవికి ఊయల సేవ
- శ్రీశైలంలో భక్తజన సందడి

శ్రీశైలం, డిసెంబర్ 26 : శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం మార్గశిరమాసం పౌర్ణమి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వ హించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాకారంలో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీలో క్షేత్ర గిరి ప్రదక్షిణ నిర్వహించారు. గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పౌర్ణమి సంధ్యా సమయంలో భ్రమరాంబ అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేసి ఊయల, పల్లకీ సేవ అదే విధంగా క్షేత్రపాలకుడు బయలు వీరభద్రస్వామికి వార పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ ఆలయాల్లో పౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాలో పాల్గొనే భక్తులకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఏఈవో మోహన్ తెలిపారు.

పరోక్షసేవకు విశేషాదరణ

వివిధ ప్రాంతాల్లో ఉండే భక్తుల సౌకర్యం కోసం నిర్వహిస్తున్న పరోక్షసేవకు విశేష ఆదరణ లభిస్తుందని ఈవో తెలిపారు. నిత్య ఆర్జిత సేవలతోపాటు ప్రతి పౌర్ణమికి భ్రమరాంబ అమ్మవారికి నిర్వహించే లక్షకుంకుమార్చనలో భక్తులు తమ గోత్రనామాలను ముందుగా నమోదు చేయించుకుని అమ్మవారి శ్రీచక్రార్చన కుంకుమ ప్రసాదాన్ని పొందుతున్నారని తెలిపారు. పరోక్షసేవలో పాల్గొనే భక్తులు www.srisailadevasthanam.org వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని ఈవో పెద్దిరాజు తెలిపారు.

నేడు శంకుస్థాపన

శ్రీశైలం, డిసెంబర్ 26 : శ్రీశైల మహా క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. రూ.215 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గంగాధర మండపం వద్ద బుధవారం ఉదయం 11:21 గంటలకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమం త్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శంకుస్థాపన చేయనున్నట్లు ఈవో తెలిపారు.

గిరిప్రదర్శన చేస్తున్న ఈవో, భక్తులు

క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

క్యాంపు కార్యాలయంలో రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 : ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి నివాసం ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయాన్ని సోమవారం పరిశీలించారు. కాగా కొన్ని మైనర్ రిపేర్లు ఉండడంతో వాటి పనులను చేపడుతున్నందున ఇప్పటి వరకు కార్యాలయంలోకి అడుగు పెట్టలేదు. అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

హెచ్ఐవీ టెస్ట్ శిబిరం విజయవంతం

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 26 : పట్టణంలోని లింగాల చౌరస్తాలో మంగళవారం మదర్ రూరల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ టెస్ట్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో అడ్డాకూలీలకు టెస్టులు నిర్వహించినట్లు శిబిరం నిర్వాహకురాలు హెల్త్ కౌన్సెలర్ పద్మ తెలిపారు. 26 మందికి రక్త నమునా పరీక్షలు చేయగా అందరికీ నెగటివ్ రిపోర్టు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మల, రజిత, అసీనా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతమవుదాం

కల్వకుర్తి, డిసెంబర్ 26 : గౌడ సంఘం రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలోపేతమవ్వాల్సిన అవసరం ఉందని తాలుకా అధ్యక్షుడు అల్లాజిగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో తాలుకా స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పలుఅంశాలపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో రాఘవేందర్‌గౌడ్, రుక్కులుగౌడ్, బాలస్వామి గౌడ్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఈకేవైసీ ఆన్‌లైన్ నమోదు

తాడూరు, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని చెన్నకేశవ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అంతారం, ఐతోల్, ఎంగంపల్లి, తాడూరు గ్రామాల్లో ఇంటింటికెళ్లి లబ్ధిదారులకు ఈకేవైసీ ఆన్‌లైన్ కార్యక్రమాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇండియన్ గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతిఒక్కరూ ఈ కేవైసీ ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

దుప్పట్లు పంపిణీ

వంగూరు, డిసెంబర్ 26 : మండలంలోని ఉల్పర గ్రామంలో మంగళవారం కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై హన్మంత్‌రెడ్డి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రతతో ఎంతోమంది పేదలు ఇబ్బందులు పడటాన్ని గుర్తించి 200 మంది దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో నిందితుడు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 : దొంగిలించిన సామగ్రిని ఆటోలో తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటన సోమవారం మధ్యరాత్రి జిల్లా కేంద్రం చోటు చేసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. టీఎస్ 06 యుసీ 4405 నెంబర్ ఆటోలో కొందరు దుండగులు ప్రయాణిస్తున్నారు. సోమవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి ఆటోను స్థానిక రవి టాకీస్ ముందు భాగంలో వదిలి పరారయ్యారు. దీంతో పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకోగా అందులో కేబుల్, సర్వర్ వైర్లు ఉన్నాయి. దుండగులు దొంగిలించి ఉంటారని పోలీసులు ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపడుతున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

విజేతలకు అభినందనలు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 26: కల్వకుర్తి పట్టణంలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన నిర్వహించిన ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ పోటీల్లో పెద్దకొత్తపల్లి జట్టు ప్రథమ బహుమతి సాధించింది. విజేతలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మండల బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రఘుపతిరెడ్డిని అభినందించి మరెన్నో పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాలన్నారు.

ఘనంగా ఎల్వీప్రసాద్ కంటి దవాఖాన వార్షికోత్సవం

కోడేరు, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని ఎల్వీప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కంటి చికిత్స కేంద్రం రెండో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌సీ రవి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ అబ్దుల్‌కరీం కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్య కేంద్రం కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నాదే మాసంస్థ లక్ష్యమన్నారు.